# 1 దినవృత్తాంతములు 29వ అధ్యాయము

1 తరువాత రాజైన దావీదు సర్వసమాజముతో ఈలాగు సెలవిచ్చెను – దేవుడు కోరుకొనిన నా కుమారుడైన
సొలొమోను ఇంకను లేతప్రాయముగ బాలుడైయున్నాడు, కట్టబోవు ఆలయము మనుష్యునికి కాదు దేవుడైన
యెహోవాకే గనుక ఈ పని బహు గొప్పది. 2 నేను బహుగా ప్రయాసపడి నా దేవుని మందిరమునకు కావలసిన
బంగారపు పనికి బంగారమును, వెండిపనికి వెండిని, యిత్తడి పనికి ఇత్తడిని, యినుపపనికి ఇనుమును, కఱ్ఱపనికి
కఱ్ఱలను, గోమేధికపు రాళ్లను, చెక్కుడు రాళ్లను, వింతైన వర్ణములుగల పలువిధముల రాళ్లను, మిక్కిలి వెలగల
నానావిధ రత్నములను, తెల్లచలువరాయి విశేషముగా సంపాదించితిని. 3 మరియు నా దేవుని మందిరము మీద
నాకు కలిగియున్న మక్కువచేత నేను ఆ ప్రతిష్ఠితమైన మందిరము నిమిత్తము సంపాదించియుంచిన వస్తువులుగాక,
నా స్వంతమైన బంగారమును వెండిని నా దేవుని మందిరము నిమిత్తము నేనిచ్చెదను. 4 గదుల గోడల రేకు
మూతకును బంగారపు పనికిని బంగారమును, వెండిపనికి వెండిని పనివారు చేయు ప్రతివిధమైన పనికి ఆరువేల
మణుగుల ఓఫీరు బంగారమును పదునాలుగువేల మణుగుల పుటము వేయబడిన వెండిని ఇచ్చుచున్నాను 5 ఈ
దినమున యెహోవాకు ప్రతిష్ఠితముగా మనఃపూర్వకముగా ఇచ్చు వారెవరైన మీలో ఉన్నారా? 6 అప్పుడు
పితరుల యిండ్లకు అధిపతులును ఇశ్రాయేలీయుల గోత్రపు అధిపతులును సహస్రాధిపతులును శతాధిపతులును
రాజు పనిమీద నియమింపబడిన అధిపతులును కలిసి 7 మనఃపూర్వకముగా దేవుని మందిరపు పనికి పదివేల
మణుగుల బంగారమును ఇరువదివేల మణుగుల బంగారపు ద్రాములను ఇరువదివేల మణుగుల వెండిని
ముప్పదియారువేల మణుగుల యిత్తడిని రెండు లక్షల మణుగుల యినుమును ఇచ్చిరి. 8 తమ యొద్ద
రత్నములున్నవారు వాటిని తెచ్చి యెహోవా మందిరపు బొక్కసము మీదనున్న గెర్షోనీయుడైన యెహీయేలునకు
ఇచ్చిరి. 9 వారు పూర్ణమనస్సుతో యెహోవాకు ఇచ్చియుండిరి గనుక వారు ఆలాగు మనఃపూర్వకముగా ఇచ్చినందుకు
జనులు సంతోషపడిరి. 10 రాజైన దావీదుకూడను బహుగా సంతోషపడి, సమాజము పూర్ణముగా ఉండగా
యెహోవాకు ఇట్లు స్తోత్రములు చెల్లించెను– మాకు తండ్రిగానున్న ఇశ్రాయేలీయుల దేవా యెహోవా, నిరంతరము
నీవు స్తోత్రార్హుడవు. 11 యెహోవా, భూమ్యా కాశములయందుండు సమస్తమును నీ వశము; మహాత్మ్యమును
పరాక్రమమును ప్రభావమును తేజస్సును ఘనతయు నీకే చెందుచున్నవి; యెహోవా, రాజ్యము నీది, నీవు
అందరిమీదను నిన్ను అధిపతిగా హెచ్చించుకొని యున్నావు. 12 ఐశ్వర్యమును గొప్ప తనమును నీవలన కలుగును,
నీవు సమస్తములు ఏలువాడవు, బలమును పరాక్రమమును నీ దానములు, హెచ్చించు వాడవును అందరికి
బలము ఇచ్చువాడవును నీవే. 13 మా దేవా, మేము నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము, ప్రభావముగల నీ
నామమును కొనియాడుచున్నాము. 14 ఈ ప్రకారము మనఃపూర్వకముగా ఇచ్చు సామర్థ్యము మాకుండుటకు
నేనెంత మాత్రపువాడను? నా జనులెంత మాత్రపువారు? సమస్తమును నీవలననే కలిగెను గదా? నీ స్వసంపాద్యములో
కొంత మేము నీకిచ్చియున్నాము. 15 మా పితరులందరివలెనే మేమును నీ సన్నిధిని అతిథులమును పరదేశులమునై
యున్నాము, మా భూనివాసకాలము నీడయంత అస్థిరము, స్థిరముగా ఉన్నవాడొకడును లేదు 16 మా దేవా

యెహోవా, నీ పరిశుద్ధ నామము యొక్క ఘనతకొరకు మందిరమును కట్టించుటకై మేము సమకూర్చిన యీ
వస్తుసముదాయమును నీ వలన కలిగినదే, అంతయు నీదియై యున్నది. 17 నా దేవా, నీవు హృదయ పరిశోధన
చేయుచు యథార్థవంతులయందు ఇష్టపడు చున్నావని నేనెరుగుదును; నేనైతే యథార్థహృదయము గలవాడనై
యివి యన్నియు మనఃపూర్వకముగా ఇచ్చియున్నాను; ఇప్పుడు ఇక్కడ నుండు నీ జనులును నీకు మనఃపూర్వకముగా
ఇచ్చుట చూచి సంతోషించుచున్నాను. 18 అబ్రాహాము ఇస్సాకు ఇశ్రాయేలు అను మా పితరుల దేవా యెహోవా,
నీ జనులు హృదయపూర్వకముగా సంకల్పించిన యీ ఉద్దేశ్యమును నిత్యము కాపాడుము; వారి హృదయమును
నీకు అనుకూలపరచుము. 19 నా కుమారుడైన సొలొమోను నీ యాజ్ఞలను నీ శాసనములను నీ కట్టడలను
గైకొనుచు వాటినన్నిటిని అనుసరించుటనట్లును, నేను కట్టదలచిన యీ ఆలయమును కట్టించునట్లును అతనికి
నిర్దోషమైన హృదయము దయచేయుము. 20 ఈలాగు పలికిన తరువాత దావీదు - ఇప్పుడు మీ దేవుడైన
యెహోవాను స్తుతించుడని సమాజకులందరితో చెప్పగా, వారందరును తమ పితరుల దేవుడైన యెహోవాను
స్తుతించి యెహోవా సన్నిధిని రాజు ముందరను తలవంచి నమస్కారము చేసిరి. 21 తరువాత వారు యెహోవాకు
బలులు అర్పించిరి. మరునాడు దహన బలిగా వెయ్యి యెద్దులను వెయ్యి గొఱ్ఱె పొట్టేళ్లను వెయ్యి గొఱ్ఱెపిల్లలను
వాటి పానార్పణలతో కూడ ఇశ్రాయేలీయులందరి సంఖ్యకు తగునట్టుగా అర్పించిరి. 22 ఆ దినమున వారు
యెహోవా సన్నిధిని బహు సంతోషముతో అన్నపానములు పుచ్చుకొనిరి. దావీదు కుమారుడైన సొలొమోనునకు
రెండవసారి పట్టాభిషేకము చేసి, యెహోవా సన్నిధిని అతని అధిపతిగాను సాదోకును యాజకునిగాను
అభిషేకించిరి. 23 అప్పుడు సొలొమోను తన తండ్రియైన దావీదునకు మారుగా యెహోవా సింహాసనమందు
రాజుగా కూర్చుండి వర్ధిల్లుచుండెను. ఇశ్రాయఏలీయులందరును అతని యాజ్ఞకు బద్ధులైయుండిరి. 24
అధిపతులందరును యోధులందరును రాజైన దావీదు కుమారులందరును రాజైన సొలొమోనునకు లోబడిరి. 25
యెహోవా సొలొమోనును ఇశ్రాయేలీయులందరి యెదుటను బహుగా ఘనపరచి, అతనికి ముందుగా
ఇశ్రాయేలీయులను ఏలిన యే రాజునకైనను కలుగని రాజ్యప్రభావమును అతని కనుగ్రహించెను. 26 యెష్షయి
కుమారుడైన దావీదు ఇశ్రాయేలీయులందరి మీద రాజైయుండెను27 అతడు ఇశ్రాయేలీయులను ఏలిన కాలము
నలువది సంవత్సరములు; హెబ్రోనులో ఏడు సంవత్సరములును, యెరూషలేములో ముప్పది మూడు
సంవత్సరములును అతడు ఏలెను. 28 అతడు వృద్ధాప్యము వచ్చినవాడై ఐశ్వర్య ప్రభావములు కలిగి, మంచి
ముదిమిలో మరణమొందెను. అతని తరువాత అతని కుమారుడైన సొలొమోను అతనికి మారుగా రాజాయెను. 29
రాజైన దావీదునకు జరిగినవాటన్నిటిని గూర్చియు, అతని రాజరిక మంతటినిగూర్చియు, పరాక్రమమునుగూర్చియు,
అతనికిని ఇశ్రాయేలీయులకును దేశముల రాజ్యములన్నిటికిని వచ్చిన కాలములను గూర్చియు,30 దీర్ఘదర్శి
సమూయేలు మాటలను బట్టియు, ప్రవక్తయగు నాతాను మాటలను బట్టియు, దీర్ఘదర్శిగాదు మాటలనుబట్టియు
వ్రాయబడియున్నది.

# 1 Chronicles 29

[1]Furthermore David the king said unto all the congregation, Solomon my son, whom alone God hath chosen, is yet young and tender, and the work is great: for the palace is not for man, but for the LORD God.

[2]Now I have prepared with all my might for the house of my God the gold for things to be made of gold, and the silver for things of silver, and the brass for things of brass, the iron for things of iron, and wood for things of wood; onyx stones, and stones to be set, glistering stones, and of divers colours, and all manner of precious stones, and marble stones in abundance.

[3]Moreover, because I have set my affection to the house of my God, I have of mine own proper good, of gold and silver, which I have given to the house of my God, over and above all that I have prepared for the holy house.

[4]Even three thousand talents of gold, of the gold of Ophir, and seven thousand talents of refined silver, to overlay the walls of the houses withal:

[5]The gold for things of gold, and the silver for things of silver, and for all manner of work to be made by the hands of artificers. And who then is willing to consecrate his service this day unto the LORD?

[6]Then the chief of the fathers and princes of the tribes of Israel and the captains of thousands and of hundreds, with the rulers of the king's work, offered willingly,

[7]And gave for the service of the house of God of gold five thousand talents and ten thousand drams, and of silver ten thousand talents, and of brass eighteen thousand talents, and one hundred thousand talents of iron.

[8]And they with whom precious stones were found gave them to the treasure of the house of the LORD, by the hand of Jehiel the Gershonite.

[9]Then the people rejoiced, for that they offered willingly, because with perfect heart they offered willingly to the LORD: and David the king also rejoiced with great joy.

[10]Wherefore David blessed the LORD before all the congregation: and David said, Blessed be thou, LORD God of Israel our father, for ever and ever.

[11]Thine, O LORD is the greatness, and the power, and the glory, and the victory, and the majesty: for all that is in the heaven and in the earth is thine; thine is the kingdom, O LORD, and thou art exalted as head above all.

[12]Both riches and honour come of thee, and thou reignest over all; and in thine hand is power and might; and in thine hand it is to make great, and to give strength unto all.

13 Now therefore, our God, we thank thee, and praise thy glorious name.

14 But who am I, and what is my people, that we should be able to offer so willingly after this sort? for all things come of thee, and of thine own have we given thee.

15 For we are strangers before thee, and sojourners, as were all our fathers: our days on the earth are as a shadow, and there is none abiding.

16 O LORD our God, all this store that we have prepared to build thee an house for thine holy name cometh of thine hand, and is all thine own.

17 I know also, my God, that thou triest the heart, and hast pleasure in uprightness. As for me, in the uprightness of mine heart I have willingly offered all these things: and now have I seen with joy thy people, which are present here, to offer willingly unto thee.

18 O LORD God of Abraham, Isaac, and of Israel, our fathers, keep this for ever in the imagination of the thoughts of the heart of thy people, and prepare their heart unto thee:

19 And give unto Solomon my son a perfect heart, to keep thy commandments, thy testimonies, and thy statutes, and to do all these things, and to build the palace, for the which I have made provision.

20 And David said to all the congregation, Now bless the LORD your God. And all the congregation blessed the LORD God of their fathers, and bowed down their heads, and worshipped the LORD, and the king.

21 And they sacrificed sacrifices unto the LORD, and offered burnt offerings unto the LORD, on the morrow after that day, even a thousand bullocks, a thousand rams, and a thousand lambs, with their drink offerings, and sacrifices in abundance for all Israel:

22 And did eat and drink before the LORD on that day with great gladness. And they made Solomon the son of David king the second time, and anointed him unto the LORD to be the chief governor, and Zadok to be priest.

23 Then Solomon sat on the throne of the LORD as king instead of David his father, and prospered; and all Israel obeyed him.

24 And all the princes, and the mighty men, and all the sons likewise of king David, submitted themselves unto Solomon the king.

25 And the LORD magnified Solomon exceedingly in the sight of all Israel, and bestowed upon him such royal majesty as had not been on any king before him in Israel.

26 Thus David the son of Jesse reigned over all Israel.

[27]And the time that he reigned over Israel was forty years; seven years reigned he in Hebron, and thirty and three years reigned he in Jerusalem.

[28]And he died in a good old age, full of days, riches, and honour: and Solomon his son reigned in his stead.

[29]Now the acts of David the king, first and last, behold, they are written in the book of Samuel the seer, and in the book of Nathan the prophet, and in the book of Gad the seer,

[30]With all his reign and his might, and the times that went over him, and over Israel, and over all the kingdoms of the countries.